
# మరో మెట్టు పైకి

## ఎం. వి. ఎస్. ఎస్. ప్రసాద్



తూర్పున అప్పుడే పసిమిఛాయలు కనిపిస్తున్నాయి పక్షుల కిలకిలా రావాలు వీనుల విందు చేస్తున్నాయి ఊరికి ఒకపక్క వాగు సవ్వడి చేసుకుంటూ ప్రవహిస్తోంది దూరంగా రైలు పెద్దగా చప్పుడు చేసుకుంటూ దూసుకు పోతోంది పల్లెప్రజలు, రైతులు పశువులను హడావిడిగా తోలుకుంటూ వెడుతున్నారు. పచ్చని పొలాలలో మొక్కజొన్న మొక్కలు గాలికి తమాషాగా ఊగుతున్నాయి నిజంగా నా మనస్సు ఆనందంతో ఉరకలు వేసింది నాకు చిన్నప్పటి నుంచి పల్లెటూళ్ళన్నా, అమాయకులైన ఆ ప్రజలన్నా ఎంతో యిష్టం ఆ ప్రకృతిని అలా చూస్తూ కూర్చున్న నాకు "బాబుగారు" అన్న పిలుపు వినిపించింది

"ఎవరు!? నువ్వా! రా రామయ్యా కూర్చో" అన్నాను ఎదురు కుర్చీ చూపిస్తూ

"ఏమిటండీ బాబుగారూ, నన్ను రమ్మన్నారుట!?"

"ఏమీలేదు రామయ్యా ఈరోజు పనిమీద మా ఊరు వెడుతున్నాను వచ్చేటపుడు నీకేమన్నా కావాలేమోనని అయినా నిన్ను నేను ఇంత ఉదయమే రమ్మనలేదు పాపం పనులన్నీ మానుకుని వచ్చావేమో"

''ఆదేంలేదండి అయినా నాకేమిటి బాబు కాటికి కాళ్ళు చాపుకు కూచున్నాను సరే అడిగారు కదా! వచ్చేటపుడు చక్కని అమ్మ గారిని తీసుకురండి'' అన్నాడు రామయ్య నవ్వుతూ

''బలేవాడివి రామయ్యా నేను వచ్చిన పని సరిగా మొదలుపెట్టలేదు, అప్పుడే పెళ్ళి చేసుకుని అమ్మగారిని తీసుకువస్తే ఇంక అంతే!!? వేళాకోళం కేంగాని నీకు మందులు ఏమైనా కావాలా?''

''ఆదేమిటండి కొత్తగా అడుగుతున్నారు నేను ఆ పట్నంలో అమ్మే మందుల వంక చూడనైనా చూడను కదా అసలు డాక్టర్ల మందులు అంటే నాకు చచ్చేటంత భయం అయినా మంత్రాలలో తాయెత్తులలో ఉన్న మహత్యం మీకేమిటి తెలుస్తుందిలెండి వందలు, వందలుపోసి శరీరాన్ని నాశనం చేసుకుంటారు మందులు మందులంటూ''

''నీ ధోరణి మొదలుపెట్టావు!? మనం ఉంటున్నది రాకెట్ యుగంలో. ఇంకా పాతకాపుల చాదస్తం ఏమిటి రామయ్యా? ఇంకా పిచ్చి, పిచ్చి నమ్మకాలు ''

నా మాటలు మధ్యలోనే తుంచేశాడు రామయ్య

''అదిగో ఆ మాట మీరన్నారు కాబట్టి ఊరుకున్నాను నాకు కోపం తెప్పించకండి'' అన్నాడు ఒక్కసారి గంభీరంగా మారిపోయి

''చూడు రామయ్యా కొంచెం ప్రశాంతంగా ఆలోచించు '' మళ్ళీ నా వాక్యానికి అడ్డు పడింది రామయ్య గొంతు

''ఏమిటండీ ఆలోచించేది. మీరు ఎన్నైనా చెప్పండి నా నమ్మకం నాది ''

''కాని రామయ్యా మన మూర్ఖత్వాన్ని నమ్మకం అనుకోవడం పొరపాటు కొంచెం ఇతరులు చెప్పేవి కూడ వినాలి ''

''నాకేమీ చెప్పవద్దు బాబూ నన్ను వదిలేయండి'' అన్నాడు రామయ్య లేచి నుంచుంటూ

''సరే లేగాని మీ చంద్రాన్ని ఒకసారి రమ్మన్నానని చెప్పు ''

''అలాగేనండి బాబూ నమస్కారం'' అని చేతులు జోడించి వెళ్ళిపోయాడతను.

అతను వెళుతున్నవైపే చూస్తూ నుంచున్నాను నేను ఆ ఊరికి వచ్చి దాదాపు రెండు నెలలయ్యింది నాకేమిటో వచ్చిన వెంటనే ఆ ఊరు, అక్కడి ప్రజలు బాగా నచ్చారు రామయ్య ఆ ఊరు పెద్ద దిక్కు. వచ్చిన కొత్తలోనే పరిచయమయ్యాడు అతని సహాయం వలనే నేను ప్రస్తుతం ఉంటున్న ఇల్లు అద్దెకు సంపాదించగలిగాను

వీలున్నప్పుడల్లా వచ్చి నాతో కాసేపు మాట్లాడి వెళ్ళడం అతనికి అలవాటు అతని ద్వారానే ఆ ఊరి వాళ్ళ గురించి వాళ్ళ ఆచార వ్యవహారాల గురించి తెలుసుకున్నాను ఆ ఊర్లో చదువుకున్న వాళ్ళు చాల తక్కువనే చెప్పాలి వాళ్ళలో రామయ్య మనవడు చంద్రం ఒకడు ''మాష్టారు మాష్టారు'' అంటూ వచ్చినప్పటి నుంచి చాలా చనువుగా నాతో ఉండటం మొదలు పెట్టాడు

''నమస్కారం మాష్టారూ ''

''హలో చంద్రం ఎలా రాశావు పరీక్షలు?''

''బాగానే రాశాను మాష్టారు క్లాసు వస్తుంది ''

''నిన్న వచ్చావటగా మీ తాతయ్య చెప్పాడు ''

''అవునండి ''

''శలవులలో ఏంచేద్దామనుకొంటున్నావు?''

''ఏముంది మాష్టారు మేమంతా కలిసి ఊరికి రోడ్డు వేద్దామనుకుంటున్నాము ''

''బావుంది చక్కటి ఆలోచన వచ్చింది ఈసారి జాతర సమయానికి పూర్తవుతుందేమో రోడ్డు ''

' ఈసారి జాతర ఆపించాలని అనుకుంటున్నాం మాష్టారు '' నా గుండె కొట్టుకోవడం మానేసింది అది ఆనందమో మరే భావమో చెప్పలేను

''ఏమిటి చంద్రం నువ్వంటున్నది !!? ఏమిటి నీ ఉద్దేశం ?''

''ఉద్దేశానికేముందండి. కొమ్మలు,రెమ్మలు విరుస్తూ కూర్చునేకంటే వేళ్ళు నరికేస్తే మంచిదని నా ఉద్దేశం ''

''కాని''!! మీ పెద్ద వాళ్ళంతా ఊరుకుంటారా !!?''

''మీ అండదండలు, నైతికసహాయం ఉంటే ఏమైనా చేసేస్తాం మాష్టారూ.''

''అది సరే ఒకవేళ మీలో కొందరిలో వచ్చిన మార్పుకు కారణం నేనని తెలిస్తే నన్ను ఉండనిస్తారంటావా?'' అని నవ్వుతూ అడిగాను

''మీకా భయం లేదు చూస్తూ ఉండండి. రేపు జాతరనగా రాత్రికి రాత్రే అమ్మవారి విగ్రహం మాయం చేస్తాం ''

''చంద్రం నీ ధైర్యానికి ఎంతో సంతోషంగా ఉన్నా, నువ్వు మరీ తొందరపడుతున్నావేమో ననిపిస్తోంది.''

''ఇంకా తొందర పడద్దంటారేమిటి మాష్టారూ !!! తేలు కరిస్తే డాక్టరు దగ్గరికి వెళ్ళకుండా తాయెత్తులు కట్టేవాడి దగ్గరికి, మానసికంగా అనారోగ్యం చేస్తే దెయ్యం, భూతం అంటూ పిచ్చి పిచ్చి కూతలు కూస్తూ భూతవైద్యుడి దగ్గరికి పరిగెత్తే మనుషులండీ మా వాళ్ళు అంతెందుకు ఇప్పటికీ మా ఊళ్ళో టీకాలుగాని, ఇంజక్షన్లుగాని తీసుకోరు ''

నాకు చాల ఆనందం కలిగింది చంద్రంలో ఇంత చైతన్యం ఇంత త్వరగా వస్తుందని ఎప్పుడో ఊహించాను ఒక వ్యక్తిని తేలికగా ఉద్రేకపరచవచ్చు, కాని సహేతుకంగా ఆలోచించే వ్యక్తిగా మలచడం కష్టం

వచ్చిన కొత్తలో ఒకరోజు చంద్రం, నేను వాగుదగ్గర కూర్చుని దాదాపు మూడు గంటలు మాట్లాడటం లీలగా మెదిలింది అప్పుడే అతను నా మాటలవల్ల చాల ప్రభావితం అయినట్లు కనిపించాడు అతనికి ఆ విషయాలు తెలియవని కాదు కాని అతనికి కావలసినది ఒక చైతన్యం, దారి చూపించే ఒక వ్యక్తి అని తొందరగానే గ్రహించాను

''సరే చంద్రం నీయిష్టంకాని జాగ్రత్త నీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా నేను సిద్ధమే

నిజంగా మీ ఊరి మనుషుల మనసుల లోంచి మూఢనమ్మకాలు పోగొడితే అంతకన్నా నీకు గర్వకారణం ఏదీ ఉండదు అది సరేగాని నేను సిటీకి వెడుతున్నాను నువ్వుకూడ సరదాగా రాకూడదూ సాయంత్రానికి వచ్చేద్దాం ''

''సిటీకా ?''

''ఏమైనా పని ఉందా ?''

''పనేంగాదుకాని సరే అయితే అర గంటలో వస్తాను మాష్టారు మీరు రడీగా ఉండండి'' అంటూ నాకేసి చూడకుండా చక చకా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు చంద్రం

* * *

''అమ్మవారి విగ్రహం మాయం అయ్యిందిట'' ఊరంతా అదే మాట రామయ్య ఆవేశంతో ఊగిపోతున్నాడు ''ఎవరో అమ్మ వారికి అపచారం చేసారు రక్తం కక్కుకు చస్తారు అయినా ఊరికేదో అరిష్టం వచ్చింది లేకపోతే ఎప్పుడూ లేనిది విగ్రహం మాయం కావడమేమిటి ? ఇదేదో ఊరి వినాశనానికే వచ్చింది అయినాసరే సంబరం ఆపడానికి వీలులేదు అప్పటికన్నా ఆ తల్లి దయతలచి ప్రత్యక్షం అవుతుంది'' ప్రజలు ఆ మాటల కోసమే ఎదురు చూస్తున్నట్లు, కోలాహలం ప్రారంభం అయ్యింది

పాటలు పాడేవాళ్ళు, డాన్సు చేసేవాళ్ళు అంతా ఉత్సాహంగా ఉన్నారు

చంద్రం, అతని స్నేహితుల మొహాలలో ఉత్సాహం తగ్గిపోయింది

కాని నేను అంతా ముందే ఊహించాను చంద్రాన్ని నిరాశ పరచడం ఇష్టం లేకపోయింది విగ్రహం లేకపోయేసరికి జాతర ఆగిపోతుందేమో ననుకున్న వాళ్ళకి నిరాశ ఎదురయ్యింది గబగబా నడుచుకుంటూ మా ఇంటికేసి బయలుదేరాను ఇంట్లో కూర్చున్నా అరుపులు, కేకలు వినిపిస్తూనే ఉన్నాయి ఆ రోజంతా అలా కూచున్నాను

సాయంత్రం రామయ్య వచ్చాడు

''ఏమిటి రామయ్యా జాతర బాగా జరిగిందా ?''

# మరో మెట్టు పైకి

"ఏ జాతరలేండి, అదేంటోగాని విచిత్రం ఎప్పుడు లేనిది విగ్రహం పోయింది బాబుగారూ ఊరూ, వాడా అంతా వెతికాం ? ఈ ఊరికి ఏ పీడ దాపరించిందోనండి "

"ఏమీ కాదు రామయ్యా అంతా నీ భయం అయినా విగ్రహం పోవడానికి, ఈ ఊరికేదో కావడానికి సంబంధం ఏమిటి ?"

"అపచారం అలా అనకండి !"

"ఏమిటో అంతా చాదస్తం అయినా కోళ్ళు, గొర్రెలు కోస్తేగాని శాంతించదా మీ దేవత !? అయినా నిండు ప్రాణాలనే కోరే అది దేవతా, దెయ్యమా ?"

"బాబుగారూ !!? ఏమిటా మాటలు !? దేవతని నిందిస్తే కాళ్ళు పడిపోతాయి కళ్ళు పోతాయి ఈ మధ్య అప్పారావుకి అందుకే మాట పడిపోయింది" రెండు రోజుల క్రితం అప్పారావు అనే అతనికి పెరాలిటిక్ స్ట్రోక్ వచ్చిందని చంద్రం చెప్పాడు

"బాబుగారూ మీకేమైనా అయితే భరించ లేను చంపలేసుకోండి ఇంకా మీ దగ్గరవుంటే ఎటువంటి మాటలు వినవల్సి వస్తుందో ? నే వెడతాను" అంటూ పరుగులాంటి నడకతో వెళ్ళిపోయాడు

అసలే ఆందోళనగా ఉన్న అతన్ని అనవసరంగా బాధపెట్టానేమో అనిపించింది అసలు ఆవాళ అతనితో చా` చర్చిద్దామనుకున్నాను ఎన్నో విషయాలు అతనికి మెల్లగా తెలియ చెప్పాలనుకున్నాను అతని రియాక్షన్ చూడాలనుకున్నాను కాని ఆ అవకాశం జారిపోయింది ఇనుము కొలిమిలో ఉన్నపుడే సాగకొట్టాలి చిన్న మొక్కలని తేలిగా వంచవచ్చును కాని మానులను వంచడం కష్టమేనేమో' అనిపించింది నాకు

* * *

"మాష్టారూ ! మాష్టారూ !" అంటూ కంగారుగా వచ్చాడు

"ఏమిటి చంద్రం ! ?" అన్నాను

"తాతయ్యకి పాము కరిచిందండి మిమ్మల్ని వెంటనే తీసుకువెడదామని వచ్చానండి '!

"అరెరే ! ! పద వస్తున్నాను" అంటూ ఒక్క ఉదుటున తాళం అందుకున్నాను

"ఏ పాము కరచింది అసలు ఎలా కరిచింది" అని అడిగాను చంద్రాన్ని, అక్కడకి చేరుకున్నాక

నేను వెళ్ళేసరికి అంతా కంగారు పడుతున్నారు దారిలో అతనూ మాట్లాడే స్థితిలో లేడు నేను అడిగేలా లేను

"పొలానికి వెళ్ళాడుట మాష్టారు అక్కడ ఏదో పాము కరిచిందట చంపుదామని మనుషులు వెడితే దొరకలేదు "

"అహ" అంటూ రామయ్యకేసి నడిచాను

"ఎలా ఉంది రామయ్యా" అని అడిగాను అతని చేతినందుకుంటూ

"బాగానే ఉంది" అన్నాడు హీనస్వరంతో అతనిని చూస్తే అవలక్షణాలు ఏమీ కనిపించ లేదు 'హమయ్య' అనుకున్నా మనస్సులో

'అయినా దేవి విగ్రహం మాయమవడం విచిత్రం అప్పుడే అనిపించింది ఇటువంటిది ఏదో జరుగుతుందని' అన్నారెవరో

"మాష్టారు ! తాతయ్యని హాస్పిటల్‌కి తీసుకువెడదామనుకుంటున్నాము బండి సిద్ధం చేస్తున్నారు తాతయ్య ఏమో ససేమిరా ఒప్పుకోనంటున్నాడు ఎంత చెప్పినా వినడంలేదు

"చంద్రం" అన్నాడు రామయ్య స్వరం హీనంగా ఉన్నా కోపంతో

"ఏమిటి తాతయ్యా "

"నేను హాస్పిటల్‌కు రానురా "

"ఏం తాతయ్య "

"రానంతె "

"మాష్టారు ! ఏమిటిది ! ! ?" అన్నాడు చంద్రం నావైపు తిరిగి "ఏమిటి నీ ఉద్దేశ్యం ? రామయ్యా" అన్నాను నేను

"పాముల పాపయ్య దగ్గరికే వెడతాను ఆసుపత్రి కెడితే నేను చావడం ఖాయం పాపయ్యే నన్ను బతికిస్తాడు '

"రామయ్యా ఇప్పుడు కూడ ఏమిటి మొండితనం "

"బాబుగారు నేను పాపయ్య దగ్గరికే వెడతాను అయ్యో ! నొప్పి ఎక్కువైపోతోంది "

'అయ్యో ! అయ్యో !' అంటూ మూలగడం ప్రారంభించాడు ఇంతలో ఒక బండి వచ్చి మాముందు ఆగింది

"తాతయ్యా ! పెద్దవాడివైనా ఇక నీ మాట వినదల్చుకోలేదు పద బండి కూడ వచ్చింది "

"వద్దురా నేను రాను పాపయ్య దగ్గరికే వెడతాను నాకు చావాలని లేదు అయ్యో ! నా ప్రాణం పోతోంది "

"మాష్టారూ మీరైనా చెప్పండి సమయం మించిపోతోంది హాస్పిటల్‌కూడ దూరం "

వద్దు వద్దు నే ఆసుపత్రికి వెళ్ళను "అయ్యో నెప్పి, అయ్యో నెప్పి" అంటూ పెద్దగా మూలగడం ప్రారంభించాడు రామయ్యని పరిశీలనగా చూసాను "హాస్పిటల్" అన్న ప్రతీ సారి బిగుసుకుపోతున్నాడు

"మాష్టారు!?" అన్నాడు చంద్రం ఆదుర్దాగా

"అతనిని పాపయ్య దగ్గరకే తీసుకు వెళ్ళండ"న్నాను నెమ్మదిగా

చంద్రం షాక్ కొట్టినట్లయిపోయాడు

"మాష్టారు ఏమిటి మీరంటున్నది ?!!??"

"అవును చంద్రం హాస్పిటల్‌వాళ్ళు ఏమీ చెయ్యలేరు పాపయ్యదగ్గరికే తీసుకువెళ్ళండి అతను మీ తాతయ్యకి తప్పకుండా నయం చేస్తాడు!!"

'నీకు పిచ్చిగాని పట్టలేదుకదా !!' అన్నట్టు చూసాడు చంద్రం చుట్టుపక్కల వాళ్ళంతా కూడ నివ్వెరపోయారు

రామయ్య మొహంలో కొంచెం తేట కనిపించింది మూలుగు తగ్గింది

"ఒరేయ్ చంద్రం ఆయన చెప్పినట్టే మీ తాతయ్యని పాపయ్యదగ్గరికే తీసుకువెడదాం" అన్నారెవరో చంద్రం దాదాపు మరబొమ్మలా రామయ్యని సాయంపట్టి బండిలో పడుకోబెట్టాడు అతడు నన్ను అర్థంకానట్టు చూసాడు కాని నాకు మాత్రం అందరిభావాలు అర్థంపట్టినట్టు కనిపిస్తున్నాయి వీడేమిటి ఇలా మారిపోయాడు అని అనుకున్న చంద్రం అతని స్నేహితులూ, కుర్రవాళ్ళకి కాకమ్మ కబుర్లు చెప్పాడుకదా అమ్మవారికికోపం వస్తే అంతే రేపు సీగతి అంతే అనుకున్నారు ఊరి పెద్దలు

"అయ్యో పాపం ఆయనికి ఏం జరుగుతుందో" అని అనుకునే అతి కొంచెం శాతం మనుషులుకూడా అక్కడ ఉన్నారు

బండి బయలుదేరింది

"మాష్టారు మీరు వస్తారా !??" అని అడిగాడు చంద్రం

"పద చంద్రం ! !" ఈ మాట ఎటో చూస్తూ అన్నాను అతనికేసి చూడలేక పోయాను బండి ముందు నడుస్తోంది నేను వెనకాతల నడుస్తున్నాను చంద్రం దారిలో "మాష్టారు" అన్నాడు

"ఏమిటి చంద్రం ?" అని అడిగాను

"మీరు ఇచ్చిన సలహా నాకేమి నచ్చలేదు" చంద్రం ధైర్యానికి ఆశ్చర్యపోయాను కొన్ని క్షణాలని శ్శబ్దం రాజ్యంచేసింది

"మీ ఉద్దేశం నాకేమీ అర్థం కావటం లేదు మాష్టారు "

"చూడు చంద్రం అతనికి కొన్ని నమ్మకాలున్నాయి పాము కాటుకి మంత్రం ఒకటే విరుగుడు అనేది అతని ఉద్దేశ్యం అంతే కాదు హాస్పిటల్ అంతా ప్రత్యక్ష నరకం అని అతని భయం అటువంటి పరిస్థితుల్లో అతనిని బలవంతాన తీసుకు వెళ్ళడం మంచిది కాదు ప్రస్తుతం అతనిని పాపయ్య దగ్గరికి పంపడమే అన్ని విధాల క్షేమదాయకం బహుశా దారిలోనే అతను కోలుకుంటాడు అతనికి విశ్వాసం అవసరం ఏ మందు విశ్వాసం కన్నా గొప్పది కాదు "

"మీరు కూడా మంత్రం నయంచేస్తుందని నమ్ముతున్నారా మాష్టారు !!?!! మాకు చెప్పాల్సింది "

[66వ పేజీ చూడండి]

ఉచితము :　　ఉచితము :

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

*Krishna Chandra Vaidaya* (A)
P O KATRI SARAI
GAYA (INDIA)

తెల్ల వెంట్రుకలు నల్లపర్చును

మేము యెక్కువగా ప్రశంశించదలచలేదు మా ఆయుర్వేదక తైలము తెల్లవెంట్రుకలను కుదుళ్లనుంచి నల్లబర్చి, తెల్లవెంట్రుకలు రాకుండా అరికట్టును మెదడుకు, కళ్లకు పుష్టిని కలిగించును మందు గుణం ముందు ధర ఆలోచించదగినది కాదు పూర్తికోర్సుకు, పోస్టేజి, ప్యాకింగ్ ఖర్చులు లేకుండా రు 41/- మీ అడ్రసు ఇంగ్లీషులోనే వ్రాయండి

SUNITA AYURVED BHAVEN,
LALBIGHA (GAYA) [A,D]

ప్రవీణ్ జ్యోతిషాలయము



శ్రీచక్ర మత్స్యలక్ష్మీ, కూర్మ కుబేరా, యంత్రములు స్త్రీ పురుష ఆధికారి, జయవశీకరణ యంత్రములు, దీర్ఘకాలవ్యాధి, దిష్టి ప్రయోగ శాంతి యంత్రములు తప్పిపోయిన వారి ఆచూకి అంజనముద్వారచూపబడును

ప్రవీణ్ జ్యోతిషాలయము

గాంధీబొమ్మ జెండాచెట్టు
పెద్దసత్తార్‌వీధి, వించిపేట విజయవాడ-1

డా. కె.యల్. నారాయణ



వైద్యవిద్వాన్, వైద్యాచార్య
చర్మవ్యాధులకు, స్త్రీల వ్యాధులకు, పక్షవాతం, సుఖ వ్యాధులకు, సెక్సు, నరముల బలహీనతలకు, ఆయుర్వేద చికిత్స
పోస్టుద్వారా చికిత్స కలదు

లక్ష్మీ కుమారి క్లినిక్,
మెయిన్ రోడ్, తెనాలి

# ప్రశ్నావళి

(51వ పేజీ తరువాయి)

## వి. ఆర్. బి. – మామిళ్లపల్లి

నేటి సమాజంలో ప్రేమ వివాహాలపై మీ అభిప్రాయం ఏమిటి?

★ ప్రేమించుకుంటారు పెద్దలు బేరాలు చేస్తారు యిక అది ప్రేమ వివాహం అన కూడదు ప్రేమ వివాహం - యిద్దరు యిష్టం మీదనే జరుగుతుంది కాని ఇతర కన్సిడరేషన్లతో దానికి పనేమిటి?ఉండ కూడదు న్యాయానికి

## పూర్ణశ్రీ – ఆలూరు

అవును - మీకు సగం వయస్సు దాటిపోతూన్నా మా ప్రశ్నావళికి ఎంతో ఓపికగా జవాబులు యిస్తున్నారు కదా మరి లాభం

★ ఎవరు చెప్పారు నాకు వయస్సు సగం దాటిపోయిందని! పూర్ణశ్రీ? లాభం లేని పని యింత శ్రద్ధగా ఎవరేనా చేయడం చూశారా?!

## యు.ఎస్.ఆర్.–బండారులంక

విడాకులిచ్చేస్తానని మాటలతో భర్త అంటే చేతలతో భార్య పెడితే? ఆ భార్య భార్య అనిపించుకుంటుందా?

★ మనిషి అనిపించుకుంటుంది లేక పోతే - ఏమిటి- మాట్లాడితే- తంతా విడాకులిచ్చేస్తాననే-భర్తని ఏం అనాలి?

## జి వి.ఎస్.ఎన్.ఆర్ గజపతినగరం

నేటి సినిమా పరిశ్రమపై మీ అభిప్రాయం

★ వాళ్లే దాన్ని జూదం అంటున్నారు

## ఎస్. సురేష్ – విశాఖపట్నం

చాలా కాలం క్రిందట మీరు రాసిన కరుణ కథ యీ మధ్యనే చదివాను చాలా బాగా రాశారు ఈ నవల ఏ పత్రికలోనైనా సీరియల్‌గా వచ్చిందా?

★ రాలేదు. అది సినిమా కోసం రాసిన నవల

## ఎన్. ఎస్. ఆర్. ఏ. – ఒంగోలు

కలకాలం నిలవాలనుకొనే నవ లోకం సృష్టిద్దామనుకొనే యువతరానికి మీ సలహా?

★ గట్టు మీద కూర్చుని గావు కేకలు వేసి రెచ్చకొట్టి సమిధలను చేసే వీరావేశపరుల స్లోగన్లకి లొంగిపోకండి వాళ్ల కేకలు కాదు వినడం- వాళ్లేం చేస్తున్నారో చూసి- గ్రహించండి అని

## కె. ఆర్. కె., న్యూమెట్టుగూడ.

**అమెరికా అమ్మాయిలో ఆరుద్రగారు రాసిన పాటలో టిల్‌మి, టిల్‌మి, డు యు లవ్‌మి, లవ్‌మీ అని ఎవరేనా అమ్మాయితో అంటే - ఏం చేస్తారు?**

**★ శివ? శివా! అంటూ చెవులు మూసుకుంటానిప్పుడు! పిల్లలెక్కడ వింటారో అని భయపడతాను కాని అప్పుడు - అదే పాతికేళ్ల కిందటైతేనా! ఆ పిల్లదాని గుడ్లు పీకేదాన్ని - పావురుపిల్లిలాగా మీద పడి!**

**దేవుడికి యీ ప్రపంచానికి మధ్య దూరం ఎంత?**

**★ దూరం ఏమిటి సర్వాంతర్యామికి?!** ★

# మరో మెట్టు పైకి

[64వ పేజీ తరువాయి]

"నన్ను తప్పుగా అర్థం చేసుకున్నావు చంద్రం ఒక మంత్రంగాని, ఒక మందుగాని ఒక ప్రాణం కాపాడగలిగేదిగా ఉండాలిగాని, తీసేదిగా ఉండకూడదు అతనిది మూర్ఖత్వం అని ఎలా అనుకుంటున్నావో ఈ పరిస్థితుల్లో అతని యిష్టానికి వ్యతిరేకంగా చెయ్యడం అంత మూర్ఖత్వంగాను అవుతుంది"

"అదేమిటి మాష్టారూ మనం వాళ్ళు నమ్మకాలని ప్రోత్సహించినట్లు కదూ"

"ఒక దారం చిక్కుపడితే దానినినెమ్మదిగా విడదీయడానికి ప్రయత్నించాలి తొందర పడితే దారం తెగిపోతుంది" ఏమనుకున్నాడో ఏమో చంద్రం మరి మాట్లాడలేదు

కొంత కాలం గడిచింది రామయ్యకి నా మీద ఉన్న నమ్మకం గౌరవం పెరిగాయి ప్రతీ విషయానికి నా సలహా తీసుకోవడం ప్రారంభించాడు ఆ ఊళ్ళో హాస్పిటల్ కట్టించడానికి రామయ్య కొంత విరాళం యిచ్చాడు నా కళ్ళ ముందు నేనూహించిన సమాజం కదలాడుతోంది సమాజానికి రామయ్య ఒక ప్రముఖ వ్యక్తి

నా ఆశయాల శిఖరం అందుకోడానికి "మరో మెట్టు పైకి" వెళ్ళాననే తృప్తి కలిగింది

★